క్లుప్తంగా

ధ్వజకుంభారాధన, యాగశాల ప్రవేశం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి జగన్నాథ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజకుంభారాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, వైనతేయ ఇష్టి, నిత్య పూర్ణాహుతి, గరుడ ప్రసాదం పంపిణీ పూజలు సౌమిత్రి హేమంత్ ఆచార్యుల యాజ్ఞిక నిర్వహణలో కనుల పండువగా జరిగాయి. అనంతాద్రి దేవాలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డి, ట్రస్ట్ సభ్యులు నాయిని ప్రభాకర్ రెడ్డి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

కలశాభిషేకం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో రుక్మిణీ సత్యభామా సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో కలశాభిషేకం, మహాపూర్ణాహుతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై లక్ష్మి నారాయణచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని నరసింహస్వామి ఆలయంలో గురువారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకల్యాణ వేడుకలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం 16 రోజుల పండుగ కార్యక్రమంతో ముగిశాయి. ఈనెల 7వ తేదీన అంకురార్పణతో ప్రారంభమైన వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 16 రోజులపాటు వివిధ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు. ఆలయ ఈఓ సత్యనారాయణ, పాలక మండలి చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తల సహకారంతో కార్యక్రమాలను విజయవంతం చేశారు.

గుంజేడు జాతర



కొత్తగూడ: గుంజేడు ముసలమ్మ జాతర శివసత్తుల పూనకాలు, భక్తుల పూజలతో శుక్రవారం ముగిసింది. రెండురోజులు భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు రాత్రి మళ్లీ వనంలోకి చేరింది. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా యాకన్నగౌడ్



తొర్రూరు రూరల్: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొండ యాకన్నగౌడ్‌ను, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గుండా సురేష్‌లను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షుడు కస్తూరి పులేందర్ శుక్రవారం తెలిపాడు.

గ్రామ అధ్యక్షుల నియామకం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని వేమునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తంగెళ్లపల్లి ఉపేందర్, ఉత్తర తండా అధ్యక్షుడిగా గుగులోత్ రూప్లాను నియమించామని మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ వారిద్దరికి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వేమునూరు ఎంపీటీసీ మంగీలాల్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, ఎడ్ల రమేష్, గుగులోత్ రవి, మాలోత్ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ పౌరుడి ప్రాథమిక విధి

మహబూబాబాద్ రూరల్: నీటి సంరక్షణ ప్రతిపౌరుడి ప్రాథమిక విధి అని అమనగల్ జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం క్లెం వెంకటరెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మండలంలోని అమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ప్రత్యేకంగా ప్రదర్శన ఇచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హెచ్‌ఎం మాట్లాడుతూ.. నేడు ప్రపంచ వ్యాప్తంగా నీటి కొరత ఉందని, దానిని అధిగమించడానికి అంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలాష్టి రమేష్, ఉపాధ్యాయులు దేశబోయిన వెంకన్న, పి.జనార్దన్, ఎస్.శశిధర్, భూక్య బాలాజీ, కారుపోతుల యుగంధర్, ఎర్త్ లీడర్లు లింగన్న, వైష్ణవి, అశ్విత, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్‌లో..

మండలంలోని కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నీటి ఉపయోగం, లభ్యత, భావితరాల అవసరాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పోస్టర్ మేకింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.రమేష్ బాబు, ఉపాధ్యాయులు యస్.విష్ణువర్ధన్, జి.ఉప్పలయ్య, సోహెన్, కాసం శ్రీనివాసరావు, వి.తిరుపతి, శిభారాని, సతీష్ కుమార్, శ్రీనివాస్, సోమేశ్వర్, ఝాన్సీ, మాల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడాలి

చిన్నగూడూరు: నీటిని పొదుపుగా వాడుకోవాలని, ముందు తరానికి నిల్వ చేయాలని బాల వికాస మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు.



మహబూబాబాద్ రూరల్: ఆమనగల్ జెడ్పీ హైస్కూల్‌లో సేవ్ వాటర్ ఆకృతిలో విద్యార్థులు

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లిలో విద్యార్థులచే మానవహారం చేపట్టి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శిరీష, ఎంపీటీసీ భర్తాపురం ఉదయమ్మ, ఏరియా కోఆర్డినేటర్ ఉపేంద్ర, కమిటీ సభ్యులు వరలక్ష్మి, సునీత, రమాదేవి పాల్గొన్నారు.

దంతాలపల్లి: నీటిని కాపాడుదాం.. భావితరాలకు బాట చూపెడదాం అని బాలవికాస సభ్యులు అన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఏకశిల విద్యార్థులు, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ, స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, బాలవికాస కమిటీ సభ్యులు సుకన్య, మార్గం శోభ, యాకలక్ష్మి, స్వర్ణలత, స్వరూప, గంగమ్మ పాల్గొన్నారు.



పెద్దవంగర: పాఠశాలలో నీటి ఆవశ్యకతపై ప్రదర్శన

పెద్దవంగర: నీటి సంరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని హెచ్‌ఎం బుద్దారపు శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని నీటి ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం సదయ్య, తాఖీ పాషా, అంజయ్య, యాకన్న, శ్రీధర్, గౌరీశంకర్, విజయ్‌కుమార్, హైమ, శ్రీనివాస్, వెంకన్న, షౌకత్ అలీ పాల్గొన్నారు

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నెహ్రూసెంటర్/బయ్యారం/దంతాలపల్లి/గార్ల: ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలు, హక్కుల సాధన కోసం భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య స్మారకభవన్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సభ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 23నుంచి 30వ తేదీ వరకు భగత్‌సింగ్ వర్ధంతి సభలను మండలాలు, గ్రామాల్లో పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణ, గువ్వ శ్రీను, జంపాల ఉపేదర్, నాగరాజు, బాలాజీ, సామ సాయి పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: నేడు జరగనున్న భగత్‌సింగ్, రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభలను జయప్రదం చేయాలి పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శుక్రవారం వాల్‌పోస్టర్లను పీడీఎస్‌యూ నాయకులు,



నెహ్రూసెంటర్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సామ పాపయ్య, తదితరులు

విద్యార్థులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్ ఇచ్చిన స్ఫూర్తిలో విద్యార్థులు మతోన్మాదుల పాలనకు వ్యతిరేకంగా యువతరం, విద్యార్థులు ఉద్యమించాలన్నారు. నేటి నుంచి ఈనెల 30వరకు భగత్‌సింగ్, రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి వారోత్సవాలు గ్రామాగ్రామాన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవళిక, హేమంత, మౌనిక, చరిత్ర, ఇందు, మౌనిక పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్‌ను అందిస్తాం..



మాట్లాడుతున్న డీఈ విజయ్

కురవి: వేసవి కాలంలో తాగునీటిని సరఫరా చేసేందుకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తామని డీఈ విజయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డివిజన్ ఇంజనీర్స్, ఓఎం స్టాఫ్‌తో సమావేశం నిర్వహించారు. గృహజ్యోతి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌గా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని సూచించారు. ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీ రమేష్‌బాబు, ఏఈ లావణ్యబాయి, ఏఇలు శారద, జయప్రకాశ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ సీటు కైవసం చేసుకుంటాం..

గార్ల: మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గార్లలో నూతన బీజేపీ కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ హవా కొనసాగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో అనంతరం మండలం లోని సీతంపేట, అంజనాపురం, పినిరెడ్డిగూడెం గ్రామాల నుంచి సుమారు 50 కుటుంబాలు బీజేపీలో చేరగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వెంకటేశ్వరరావు

జంపాల శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి ఆర్ విమల్‌జైన్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి.నాగమణి, జశ్వంత్ ఠాకూర్, దేవా, తోడేటి నాగరాజు, అజ్మీర సుమలత, రాము, వీర్యానాయక్, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

గార్ల: మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ధరావత్ పద్మ ఇంట్లో 7లీటర్ల గుడుంబా నిల్వచేసి విక్రయిస్తుండగా పోలీసులు దాడి చేసి గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

గార్ల: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ శుక్రవారం తెలిపాడు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నాడు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



తొర్రూరు: త్వరలో జరిగే లోకసభ ఎన్నికలు సజావుగా కొనసాగేలా ప్రతీ ఒక్కరు సహకరించాలని అదనపు ఎస్పీ చెన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం లోకసభ ఎన్నికల నేపథ్యంలో తొర్రూరు పట్టణంలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ సంజీవ, ఎస్సైలు జగదీష్, రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



మరిపెడ రూరల్: పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు



గూడూరు: దామరవంచ అంగన్‌వాడీకేంద్రంలో..

మరిపెడ రూరల్: అంగన్‌వాడీలో అందే పోషకాహారంతో చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని మరిపెడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ విజయ, పద్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 9నుంచి 23వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అబ్బాయిపాలెం సెక్టార్‌లోని బోడతండా, ఉల్లెపల్లి సెక్టార్ లూనావత్‌తండా, ఆనెపురం సెక్టార్ ఇటుకలగడ్డతండా అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడా, అన్నప్రసన, పోషణ ప్రతిజ్ఞ, హ్యాండ్‌వాష్ కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణకుమారి, సంపూర్ణ, లక్ష్మీకాంత, లలిత, సత్యవతి, ఉమ, జ్యోతి, శిరీష, శారద, ఆయాలు అరుణ, లక్ష్మీ, హెల్త్ సూపర్ వైజర్ శోభరాణి, పాఠశాల హెచ్‌ఎం మల్లేశ్వరి, డీపీఏ శ్రీను పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని మంగోళిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ శారద, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని దామరవంచ, లక్ష్మీపురం, తీగలవేణి, తాళ్లపాటితండా, నాయపల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషణ పక్వాడా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరి, టీచర్లు భారతి, పార్వతి, వెంకటమ్మ, రమాదేవి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

కొత్తగూడ: పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ మండలంలోని వేలుబెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ.. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దివ్య, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'గృహజ్యోతి' అమలు చేయాలి



ఏఈని ప్రశ్నిస్తున్న వైస్ ఎంపీపీ

గార్ల: మండలంలో తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలు చేయాలని వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాసరావు మండల సర్వసభ్య సమావేశంలో విద్యుత్ ఏఈ మహేంద్ర బాబును నిలదీశారు. శుక్రవారం ఎంపీపీ బట్టు నాగరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం కొనసాగింది. సమావేశంలో విద్యుత్ ఏఈ లేచి తన ప్రగతి నివేదికను చదువుతుండగా, వైస్ ఎంపీపీ లేచి మండలంలో సుమారు 1500 మందికి గృహలక్ష్మి పథకం మీ నిర్లక్ష్యం కారణంగా అమలు కాలేదన్నారు. దీనిపై ఏఈ మాట్లాడుతూ.. గతంలో ప్రజాపాలన లబ్ధిదారుల దరఖాస్తులు ఎంపీడీఓ కార్యాలయంలో డేటా ఎంట్రీ సక్రమంగా చేయలేదన్నారు. ఎంపీడీఓ మంగమ్మ మాట్లాడుతూ.. ఎన్నికలు అయిన తర్వాత ఎంపీడీఓ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. 20 రోజుల క్రితం మండలం లోని అంకన్నగూడెం గ్రామంలో ఇద్దరు చిన్నపిల్లలకు పాలల్లో విషం కలిపి చంపిన తల్లితండ్రులను నేటికీ పట్టుకోకపోవడంలో పోలీసులు వైఫల్యం చెందారని సీతంపేట ఎంపీటీసీ నాగమణి సమావేశంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మాలోత్ వెంకట్‌లాల్, శీలంశెట్టి రమేష్, సుగుణాదేవి, రాజకుమారి, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై స్పందించాలి

దంతాలపల్లి: ఉపాధ్యాయ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన నిర్ణయాలను తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం సురేందర్‌గుప్తా అధ్యక్షతన సంఘం పరపతి వార్షిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏనుమాల శ్రీనువాస్, వేణుగోపాల్, క్రాంతి కుమార్, వెంకట్రామనర్సయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీశైలం

ఎస్‌ఎఫ్‌ఐ నుంచి తొలగించాం



సమావేశంలో మాట్లాడుతున్న మధు

మరిపెడ రూరల్: ఎస్‌ఎఫ్‌ఐ సంఘానికి పెద్దబోయిన వీరబాబుకు ఎలాంటి సంబంధం లేదని, ఇటీవల సంఘం నుంచి ఆయనను తొలగించినట్లు సంఘం జిల్లా కన్వీనర్ పట్ల మధు తెలిపారు. శుక్రవారం మరిపెడలో జరిగిన విలేకరుల సమావేశం మధు మాట్లాడారు. కొద్ది సంవత్సరాలుగా ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘంలో పని చేసిన వీరబాబు క్రమశిక్షణ ఉల్లంఘించాడని, పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు కమిటీ హెచ్చరించిన పట్టించుకోలేదన్నారు. ఆయన ఆర్థిక అరాచకాలకు పాల్పడినట్లు సంఘం సర్వేలో రుజువైందన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన సంఘం మహాసభలలో వీరబాబుకు రిలీవ్ ఇచ్చి పక్కకు పెట్టినట్లు పట్ల మధు పేర్కొన్నారు.

బెల్లయ్యనాయక్‌కు సన్మానం

నెహ్రూసెంటర్: తెలంగాణ రాష్ట్ర గిరిజన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గౌడ జన హక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్‌గౌడ్, మద్యాల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుడిగె భద్రసేనగౌడ్, గద్దం సమ్మయ్యగౌడ్, అధికారి ప్రతినిధి ముంజాల సంజీవగౌడ్, లింగాల వీరభద్రంగౌడ్, రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామికి నివాళి

తొర్రూరు: ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం పోరాటాలు చేయడమే ఉపాధ్యాయ ఉద్యమ ఆదర్శనేత, అమరజీవి అప్పారి వెంకటస్వామికి ఘనమైన నివాళి అవుతుందని టీయస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి భిక్షపతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కోశాధికారి నాగ మల్లయ్య, ఎర్ర వెంకన్న, సీనియర్ నాయకులు బంధు నారాయణ, యాకూబ్, రంజిత్, నరసింహస్వామి, అజయ్, యాకయ్య, వంశీకృష్ణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయ హుండీ లెక్కింపు

గార్ల: మండలంలోని మద్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాలయం హుండీ ఆదాయం రూ.79,866 వచ్చినట్లు ఎండోమెంట్ జిల్లా ఇన్‌స్పెక్టర్, దేవాలయం ఈఓ నందనం కవిత వెల్లడించారు. శుక్రవారం మద్రిగూడెం దేవాలయంలో ఈఓ, మరిపెడ ఈఓ కలకోట వేణుగోపాల్ పర్యవేక్షణలో హుండీని లెక్కించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బి.అమర్‌చంద్, కమిటీ సభ్యులు మాలోత్ రమేష్, మల్లం నరేందర్, మాజీ సర్పంచ్ భూక్యా బుజ్జి, పి.రమేష్‌బాబు, అర్చకుడు రామాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

పెద్దవంగర: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల తీర్పు దోహదపడుతుందని తహసీల్దార్ మహేందర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ లష్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాటరింగ్ నిర్వాహకుడి ఆత్మహత్యాయత్నం

మహబూబాబాద్ రూరల్: పురుగుల మందుతాగి క్యాటరర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడి భార్య సారిక తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన నాగమల్ల నరేష్ తేజసాయి కర్రీ పాయింట్, క్యాటరింగ్ నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో ఈనెల 12వ తేదీ చేవెళ్లలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మహిళా శక్తి సదస్సు కార్యక్రమానికి వెళ్లే మహిళా సంఘాల సభ్యులకు ఉదయం, సాయంత్రం కలిపి 1,095 మందికిగాను రూ.110 చొప్పున ఇచ్చే విధంగా డీఆర్డీఓ అధికారులతో ఒప్పందం చేసుకుని తేజసాయి కర్రీ పాయింట్, క్యాటరింగ్ ద్వారా భోజనాలను సమకూర్చాడు. బిల్లు మొత్తం రూ.2,40,900 కావాలని డీఆర్డీఓ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎలాంటి స్పందన రాలేదు. పైగా నరేష్ వ్యాపార నిర్వహణకు సరుకులు తీసుకువచ్చిన వారికి డబ్బులు ఇవ్వాల్సి ఉండగా వారు కూడా డబ్బులు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారు. దీంతో నరేష్ మనస్తాపానికి గురై పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

ఫొటోగ్రఫీలో బంగారు పతకం



పక్రుద్దీన్

మరిపెడ: మండల కేంద్రానికి చెందిన పక్రుద్దీన్ జాతీయస్థాయిలో కలర్ ఫొటో విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ, పీఎంపీ సంయుక్తంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 200 మంది పాల్గొనగా పక్రుద్దీన్ తీసిన కొమరవెల్లి శివసత్తుల ఫొటోకు ఓపెన్ కలర్ విభాగంలో బంగారు పతకం లభించింది.

ఆటో పల్టీ.. నలుగురికి గాయాలు

కురవి: ఆటో పల్టీ కొట్టడంతో నలుగురు వ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన సీరోలు మండలం కొత్తూరు(సీ) స్టేజీ వద్ద 365 జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవికి చెందిన దడిగల సుభద్ర, దడిగల ఉమ, దడిగల వెంకటమ్మలతోపాటు కుటుంబ సభ్యులు కనకటి వీరన్న అనే వ్యక్తికి చెందిన ఆటోలో పెద్దనెమిల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి, తిరిగి కురవికి ఆటోలో వస్తున్నారు. ఈక్రమంలో కొత్తూరు(సీ) గ్రామ స్టేజీ వద్ద 365 జాతీయ రహదారి పక్కనే ఉన్న వాటర్‌ప్లాంట్ వద్దకు కొత్తూరు(సీ) శివారు గుజిలి తండాకు చెందిన బాదావత్ వెంకన్న కుమారుడు మంచి నీళ్ల క్యాన్‌ల ఆటోతో వస్తున్నాడు. ప్రయాణికులతో వస్తున్న ఆటో నీళ్ల ఆటోను ఒక్కసారిగా మళ్లించడంతో ఆటో పల్టీలు కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న కురవికి చెందిన దడిగల సుభద్ర, ఉమ, వెంకటమ్మలకు, ఆటో డ్రైవర్ కనకటి వీరన్నకు గాయాలయ్యాయి. వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఈఎంటీ దాసరి వెంకన్న, పైలట్ జక్కుల వీరన్నలు గాయపడిన క్షతగాత్రులను మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

స్వయంపాలన దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లిలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవర్ధన్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, గోవర్ధన్, పద్మ, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర వాహనాలపై నిఘా

డోర్నకల్: డోర్నకల్, ముల్కలపల్లి చెక్‌పోస్టుల మీదుగా వెళ్లే అంతర్‌రాష్ట్ర వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

ముగిసిన జలీదేవి జాతర



గంగారం: కోరినవారికి కొంగుబంగారంగా నిలుస్తున్న జలీదేవి జాతర శుక్రవారంతో ముగిసింది. మండలంలోని బావురుగొండ గ్రామంలో బంగారు వజ్జయ్య, జలిదేవి జాతరలో వేల్పు మండపాల వద్ద దేవుళ్లకు మొక్కులు చెల్లించుట, రాత్రి వనప్రవేశం నిర్వహించారు. మూడురోజులుగా దేవుళ్లను వనం నుంచి తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులతో పూజలందుకున్న తర్వాత తిరిగి వనప్రవేశం చేశారు. కార్యక్రమంలో ప్రధాన పూజారి వజ్జ వజ్జయ్య, వడ్డెలు దారం సమ్మయ్య, దారం రమేష్, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య, సారంగపాణి పాల్గొన్నారు.